

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

సోమవారం 28- 04 - 2025

4 పేజీలు




## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భారీ అన్న సమారాధన

### పాల్గొన్న మంత్రి రామానాయుడు



పాలకొల్లు, ఏప్రిల్ 27, మనం ప్రతినిధిస్థానిక పట్టణంలో వేంచేసియున్న పంచరామ క్షేత్రం శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భారీ అన్న సమరం జరిగింది. మీ అన్న సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు పి బాబు,కోడి విజయ భాస్కర్ రావు,జీవి, ఎర్రంశెట్టి పద్మారావు, ధనాన్ని ప్రకాష్ ప్రజలు పాల్గొన్నారు. మంత్రి రామానాయుడుకు ఈవో ముచ్చర్ల శ్రీనివాస్, సూపరింటెండెంట్లు వాసు, గాంధీ ముందుగా ఘన స్వాగతం పలికారు.

## నడవ పల్లమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు ప్రారంభం



కాత్రేనికోన ఏప్రిల్ 27 మనం న్యూస్ కాత్రేనికోన మండల పరిధిలోని నడవపల్లిలో ఉన్న శ్రీనడవ పల్లమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతకుముందు పది రోజులపాటు జాతరలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాత్రేనికోన మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడకి తరలివస్తుంటారు.మూడు రోజులు పాటు తీర్థ మహోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి

## సత్య కాలమ్-2 పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 27 మనం న్యూస్ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రచించిన ప్రతి మంగళవారం ఒక ప్రముఖ దినపత్రికలో రాసిన సత్యకాలమ్ 2 వ్యాసాల సంకలనాల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , గౌరవ అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ప్రథమ ప్రతి గ్రహీతపల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదగా పుస్తకాన్ని సామినేని ఉదయభాను అందుకున్నారు.

# చీకటి నుంచి వెలుగు వైపు







మంత్రి నాదెండ్ల మనోహర్

పాకిస్థాన్ దుశ్చర్య లకు ధీటైన జవాబు చెప్పాలన్న కూటమి నేతలు

ఆరేళ్లపాటు సమకాలీన పరిస్థితులపై వ్యాసాలు రాసిన మంత్రి సత్యకుమార్ కు ప్రశంసలు

విజయవాడలో వ్యాసాల సంకలనం సత్యకాలమ్-2 ను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విజయవాడ ఏప్రిల్ 27 మనం బ్యూరో2019 నుంచి ఆరేళ్లపాటు ప్రతి వారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్ రాసిన వ్యాసాల రెండవ సంకలనాన్ని ఆదివారం నాడు విడుదల చేసిన సందర్భంగా కూటమి నాయకులు పాకిస్థాన్ పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే కూటమి నేతలు ఆకాంక్షించారు. చీకటి నుంచి వెలుగు వైపు: మంత్రి నాదెండ్ల మనోహర్2019-24 కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అంధకారంలోకి నెట్టబడిందని, అట్టి రాష్ట్రాన్ని వెలుగువైపు నడిపించడానికి కూటమి ప్రభుత్వం సర్వ ప్రయత్నాలూ చేస్తోందని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.స్పష్టమైన లక్ష్యాలు, పారదర్శక విధానాలు, సమర్థవంతమైన పాలనకు ప్రధాని మోడీ ప్రతీక అని, భాజపా నాయకులు ఎంతో నిబద్ధతతో జీవిస్తారని ఆయన అన్నారు. ఎన్ని సమస్యలనైనా ఎదుర్కొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## కొవ్వూరు లో బోట్స్ నిర్వాహకులకు ఏప్రియల్ 29 న అవగాహన సదస్సు

### - నిర్మలా కుమారి



కొవ్వూరు ఏప్రిల్ 27 మనం న్యూస్ గోదావరి నదిలో చెక్క పడవలు (నావలు), తెప్పలు (ఫైబర్ బోటు)పై చేపల వేట చేసే మత్స్యకారులకు ఫిషింగ్ లైసెన్స్ పై అవగాహన కార్యక్రమం కొవ్వూరు లోని శివాలయం, వి ఐ పి ఘాట్ నందు ఏప్రియల్ 29 వ తేదీ మంగళ వారం నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్య అధికారి/ జాయింట్ డైరెక్టర్ టి. నిర్మలా కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. మంగళవారం సాయంత్రం 4.00 గంటల నుంచి సమన్వయ శాఖల అధికారులతో గోదావరి నదీ ప్రాంతంలో బోట్స్ నిర్వహించే వారితో శివాలయం విఐపీ ఘాట్ వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## నేడు కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్

### ప్రజలు వారి సమస్యలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా ఫిర్యాదు చెయ్యవొచ్చు

### కలెక్టర్ పి ప్రశాంతి





రాజమండ్రి ఏప్రిల్ 27 మనం ప్రతినిధి ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార కోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఏప్రియల్ 28 వ తేదీ సోమవారం యధావిధిగా కలక్టరేట్ , డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ , మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియ చేశారు. సత్వర పౌర సేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మత్స్యకారుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- చేపల వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం రెట్టింపుపై మంత్రి హర్షం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు
- రూ.259 కోట్లతో 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి
- టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే మత్స్యకారులకు లబ్ధి
- చేపల ఎగుమతుల్లో మనమే టాప్ : మంత్రి సవిత



విజయవాడ ఏప్రిల్ 27 మనం బ్యూరో చేపల వేట నిషేధ సయమంలో ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ, మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చారని, మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆది నుంచి టీడీపీ హయాంలోనే మత్స్యకారులకు మేలు జరుగుతోందన్నారు. గతంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించే వారన్నారు. మత్స్యకారుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... గత ఎన్నికల ముందు చేపల వేట నిషేధ సయమంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేలను రెట్టింపు చేస్తూ రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రూ.259 కోట్లను అందజేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.

మా ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారులకు లబ్ధి

చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత గుర్తు చేశారు. 2014లో తొలిసారిగా మత్స్యకారులకు ఆర్థియం అందించారన్నారు. 2014-19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం ఆనాటి చంద్రబాబునాయుడి ప్రభుత్వం రూ.788 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆ నిధులతో పాటు వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా అందజేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తు మత్స్యకారులు చేపల వేట సమయంలో ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. చేపల వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల అభివృద్ధికి ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిపై చిన్నచూపు చూసిందన్నారు. ఫిష్ ఆంధ్ర అంటూ రూ.300 కోట్లు ఖర్చు చేసినా, ఒక్క మత్స్యకారుని కుటుంబానికి కూడా ఎటువంటి మేలు జరగలేదని మంత్రి సవిత మండిపడ్డారు.

### చేపల ఎగుమతుల్లో మనమే టాప్

చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రమే ముందు వరుసలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఏపీ నుంచే ఉంటోందన్నారు. మత్స్య సంపద ఎగుమతుల్లో 32 శాతం ఏపీ నుంయి జరుగుతోందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు పిల్లల మెదడు చురుగ్గా పనిచేస్తుందని మంత్రి సవిత తెలిపారు.

## మెడికల్ కాలేజీలలో ప్రవేశానికి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు చేయాలి

కాకినాడ ఏప్రిల్ 27 మనం న్యూస్ మెడికల్ కాలేజీల లో ప్రవేశానికి మే 4 వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 4 వ తేదీన నిర్వహించ నున్న నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు సంబంధిత అధికారులు చేపట్టవలసిన అంశాలపై ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులలో డిఆర్ఓ వెంకటరావు మే 4వతేదీ మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకూ నీట్ పరీక్ష జిల్లా కేంద్రం కాకినాడలో 10 పరీక్ష కేంద్రాలలో ఓఎంఆర్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 2880 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఎంపిక చేసిన 10 సెంటర్లలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కోరారు. అన్ని కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తప్పని సరిగా ఉండాని, కేంద్రాలన్నిటిలో సిసి కెమేరాలతో నిశిత పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రాలన్నిటిలో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 ఆఫ్ బి ఎన్ ఎస్ ఎస్( 144 అండర్ సెక్షన్ సి ఆర్ పి సి) అమలు చేయాలని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు రిగ్యులర్ ఉద్యోగులను మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలని, సైన్స్ బోధనా నేపద్యం కలిగిన వారేవరినీ నియమించకూడదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లూ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ ఆ ఉత్తరంలో కోరారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి 2025 హంటర్ 350



గాంధీనగర్ ఏప్రిల్ 27 మనం న్యూస్: మధ్యస్థ సైజు మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్, 2025 హంటర్ 350ని పరిచయం చేసింది. ఇది దాని ప్రముఖ స్ట్రీట్ రోడ్‌స్టర్ యొక్క తాజాదనపు ఫీచర్లతో నిండిన ఉన్నతీకరణ అయి ఉంది. ప్రపంచంలోని చల్లని ఇరుగుపొరుగు పరిసరాల నుండి ప్రేరణ పొంది, వాటి కోసం రూపొందించబడిన 2025 హంటర్ 350 మూడు కొత్త వర్ణమార్గాలు, ఉన్నతీకరించబడిన ఫీచర్లను అందిస్తుంది పట్టణ మోటార్‌సైకిల్ ఎలా ఉండాలని భావిస్తామో.. సహజమైన, చురుకైన, శ్రమరహితమైన శైలితో అలాగే దాని స్థాయిని పెంచుతూనే ఉంది. 2025 హంటర్ 350 బుకింగులు అధీకృత రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్‌షిప్‌లన్నింటిలోనూ, రాయల్ ఎన్‌ఫీల్డ్ డాట్ కామ్ పై అందుబాటులో ఉన్నాయి.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చెయ్యాలి.

**కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా మే 20 దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనండి.**

**ఉత్సాహవంతంగా ప్రారంభమైన సిఐటియు డివిజన్ స్థాయి క్లాసులు**




కుక్కునూరు, ఏప్రిల్ 28. (మనం న్యూస్) : మే 20 దేశ వ్యాప్తసమ్మెలో కార్మికులంత పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో పాత దాచారంలో డివిజన్ స్థాయి శిక్షణా తరగతులను జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా పాల్గొని సిఐటియు విశిష్టత, నిర్మాణం, దేశ వ్యాప్త సమ్మె పై క్లాసు బోధించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 29 కార్మికుల చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేయాలని చూస్తుందని అన్నారు. నాలగేళ్లకు ఒక సారి వేతనాలు పెంచాలి అని చట్టం ఉంటేనే ప్రభుత్వం చట్టాన్ని అమలు చేయకుండా కార్మికులకు ద్రోహం చేస్తుంది, అటువంటి చట్టాన్ని ఇప్పుడు మార్చి కార్మికులకు ఉరితాళ్లుగా చేస్తున్నారు అని విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కరంకై కార్మిక రాజ్యం కావాలని, సమసమాజ కావాలి, సమాన పనికి,సమాన వేతనం ఇస్తేనే కార్మిక అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తుందని, ఈ సమ్మె కార్మికులు,రైతులు,ప్రజలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తుందని, ఈ సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు ఉపాధ్యక్షులు షేక్ వలిపాషా,సహాయ కార్యదర్శి తిరోజుల సురేష్,మెడవరపు రమాదేవి, కార్మికులు బురం శ్రావణి,అన్నపూర్ణ, అలివేలు,మంగ,దుర్గమ్మ,సీత తదితరులు పాల్గొన్నారు.

## కైకరం గ్రామ తెలుగుదేశంపార్టీ సమావేశం



కైకరం,ఏలూరు జిల్లా,ఏప్రిల్27,మనం న్యూస్ కైకరం గ్రామంలో ఎపి కొప్పు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ చింతల శ్రీనివాసు ఆద్వర్యంలో జరిగిన కైకరం గ్రామ తెలుగుదేశంపార్టీ సమావేశంలో ముఖ్య అతిధిగా ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు యెగ్గిన పెదబాబు, ఉపాధ్యక్షులుగా రంధి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా గున్ను రాంబాబు లను అలాగే గ్రామ బి సి సెల్ అధ్యక్షునిగా గౌరిపర్తి రాటాలు, గ్రామ ఎస్ సి సెల్ అధ్యక్షునిగా బీరా వెన్ను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ పార్టీ పతిష్టతకు కృషి చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి పార్టీ నాయకులు కార్యకర్తలు తీసుకెళ్లాలని చింతల వాసు పిలుపునిచ్చారు.కుగ్రామాలకు సైతం పార్టీ సిద్ధాంతాలు,ప్రభుత్వపథకాలపై అవగాహన కల్పించే బాధ్యత తెలుగు తమ్ముళ్లదే అని అన్నారు.ఏకగ్రీవంగా ఎన్నిక జరిపిన నాయకులను గన్ని వీరంజనేయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ తెలుగుదేశం నాయకులు మరియు ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి కి వాకర్స్ క్లబ్,సహాయం



పాలకొల్లు, ఏప్రిల్ 27,మనం ప్రతినిధి :పాలకొల్లు పట్టణానికి చెందిన పేద విద్యార్థి యాదంరెడ్డి సంతోష్ ఆదిత్య స్థానిక జూనియర్ కళాశాల లో చదువుతూ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించడం తో ఆ విద్యార్థికి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పాఠ్య పుస్తకాల నిమిత్తం 9 వేల రూపాయలను వాకర్స్ క్లబ్, పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు ఆదివారం ఉదయం కొత్త కుళాయి చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ అండ్ ఆర్ నిర్వాసిత భూములను కాపాడండి:పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి వినతి.



జీలుగుమిల్లి, ఏప్రిల్ 27(మనం న్యూస్):పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపుకి గురయ్యే నిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ భూములను కాపాడాలని నిర్వాసితుల నాయకులు ఆదివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి మొరపెట్టుకున్నారు.బర్రింకలపాడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన నిర్వాసితులు తమ భూములకు రక్షణ కల్పించడంతో పాటుగా నిర్వాసిత గ్రామాలలో సరైన రోడ్డు మార్గం మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.దీనితో స్పందించిన ఎమ్మెల్యే మీ భూములను కాపాడే బాధ్యత తమదని అలాగే మీ గ్రామాలలో రోడ్డు నిర్మాణం మరియు కనీస అవసరాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని నిర్వాసితులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముంపు నిర్వాసితుల నాయకులు కాశిక పోతురాజు, కారం వెంకటేశ్వరరావు,మూలేం వెంకన్న దొర,కుంజా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి



● స్కిల్ ఇండియా శిక్షణా ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు.





రావులపాలెం ఏప్రిల్ 27 మనం న్యూస్. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కిల్ ఇండియా సౌజన్యంతో రావులపాలెం బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించిన సౌర విద్యుత్ వినియోగ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ మధుర్ లతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు శిక్షణా ధ్రువ పత్రాలను, ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వివిధ పథకాల ద్వారా యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్, ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వాలలో రాష్ట్రంలోనే ఎన్టీఆర్ జిల్లామొదటి స్థానంలో నిలుపుదాం





**ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను**

జగ్గయ్యపేట ఏప్రిల్ 27 మనం న్యూస్ జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపా లని ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారంబిజగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం నందు క్రియా వాలంటీర్ లకు సభ్యత్వం కిట్ లను అందించే కార్యక్రమం నందు ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొనిజగ్గయ్యపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వం చేసిన వాలంటీర్లు ఈమని కిషోర్ కుమార్, షౌకత్ అలీ, తునికిపాటి శివ, తన్నీరు గోపి నాథ్, రామిశెట్టి తిరుమలాదేవి లను శాలువ తో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం, నందిగామ, తిరువూరు, మైలవరం మరియు జగ్గయ్యపేట నియోజకవర్గాలలో మరోసారి జరుగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు జనసేన పార్టీ ప్రతినిధులుగా ప్రతి గడపను తాకే విధంగా పనిచేసి, జనసేన అధ్యక్షులు , ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో చేస్తున్న మంచి పనులను వివరిస్తూ గ్రామాల్లో పార్టీని విస్తరింపచేయాలని అన్నారు.రాష్ట్రంలోనే ఎన్టీఆర్ జిల్లా జనసేన సభ్యత్వాలలో మొదటి స్థానంలో ఉండాలని జనసైనికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన వాలంటీర్లు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లను అందించిన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**

జనసేన పార్టీ చేపట్టిన క్రియాశీలక కార్యకర్తలు సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగస్వాములైన క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్టులను ఆదివారం పట్టణ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అందించారు. ఈ సందర్భంగా సామినేని మాట్లాడుతూ దేశ రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బృహత్వర కార్యక్రమాన్నీ చేపట్టారని అన్నారు. సభ్యత్వంతోకార్యకర్తలకు జనసేన పార్టీలో గుర్తింపు భరోసా ఉంటాయని ఇప్పటికే 12 లక్షల సభ్యత్వాలతో జనసేన పార్టీ సంస్థాగతంగా బలమైన పార్టీగా ఎదిగింది అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలబడే విధంగా సరికొత్తగా ఆలోచించి కార్యకర్తకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. ఈ సభ్యత్వ నమోదు తో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పరిహారంగా ఐదు లక్షల రూపాయల చెక్కును పార్టీ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ నేరుగా పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది ద్వారా జరగటం హర్షనీయమని సామినేని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం లోని జనసేన పార్టీ నాయకులు జనసేన పట్టణ మండల నాయకులు జనసైనికులు వీర మహిళలు క్రియాశీలక వాలంటీర్లు సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి

**గత జగన్ ప్రభుత్వంలో నిలిచిన పనులను దశలవారీగా పూర్తి చేస్తాం – మంత్రి రామానాయుడు**





పాలకొల్లు, ఏప్రిల్ 27,మనం ప్రతినిధి : పాలకొల్లులో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, రాష్ట్రంలోనే పాలకొల్లు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన ఆదివారం ఉదయం నుంచి మండుటెండలో సైతం జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గత జగన్ పాలనలో నిలిచిపోయిన పనులను మళ్లీ గాడిలో పెట్టి పూర్తి చేసేందుకు వారం వారం సమీక్షలో భాగంగా ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం, గౌడ శెట్టిబలిజ సామాజిక భవనం, క్రిస్టియన్ స్మశాన వాటిక, ఎన్టీఆర్ కళాక్షేత్రం, చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, అబ్దుల్ కలాం ఉద్యానవనం, కైలాస వనం తదితర అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా పనులకు సంబంధించి పలు సూచనలు సలహాలను ఇచ్చారు. కైలాస వనం ప్రాంతంలో అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో సుందరవణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని నిర్మిస్తే... వైసిపి పాలనలో కనీసం రంగులు కూడా నోచుకోలేదన్నారు. అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు.గత టిడిపి ప్రభుత్వంలో 80 శాతం టిడ్కో గృహాలు పూర్తికాగా వైసిపి ఐదేళ్లలో మిగిలిన 20 శాతం పనులకు అరబస్త సిమెంటు, రూపాయి పని నోచుకోలేదన్నారు.టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన గృహాలను జగన్ బ్యాంకులో తాకట్టు పెట్టి ఐదు వేల కోట్లను దారి మళ్లించి లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపాడు అన్నారు.ఈ ఏడాది వచ్చే జూన్ నాటికి కొందరికి, డిసెంబర్ నాటికి మరికొందరికి గృహాలను అప్పగించేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల నుంచి వంద పడకల స్థాయికి పెంచి ఆసుపత్రి భవన నిర్మాణానికి 12.60 కోట్లు నిధులు మంజూరయ్యాయి అన్నారు. ఏడాది కాలంలో పూర్తవలిసిన ఈ పనులు జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఐదేళ్లు గడిచిన పూర్తి కాలేదని తెలిపారు.ఆస్పత్రి భవన నిర్మాణానికి సంబంధించి జరిగిన కొద్దిపాటి పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు నోచుకోలేదన్నారు.ఆసుపత్రి భవన నిర్మాణాలను అన్ని మౌలిక వసతులతో రోగులకు మంచి ఆరోగ్య సేవలు అందేలా దృష్టి పెట్టినట్టు మంత్రి రామానాయుడు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు గారు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి జేఎస్పి నాయకులు నరసయ్య తుల రామలింగేశ్వర రావు సిటిజన్ సూరి కొమ్ముల దినేష్ బిజెపి నాయకులు ఎర్రంశెట్టి పద్మారావు జక్కంపూడి కుమార్ కొల్లి కొండ కుమార్ మామిడి చెట్టు పెద్దిరాజు చోట దాసి అశోక్ కుమార్ బోరాబత్తుల రాంబాబు బీర ప్రభాకర్ రావు ముత్తాబత్తుల దొరబాబు పసుపులేటి రాజేష్ ఖన్నా పసుపులేటి జేమ్స్ మల్లంపల్లి పకీర్ బాబు పొట్నూరి శ్రీనివాస్ అన్న భక్తుల దుర్గారావు బందెల భాస్కరరావు ధనాన్ని సూరి ప్రకాష్ కోడి విజయభాస్కరరావు అంగర చిన్న మిల్లి గణపతిరావు పీతల శ్రీనివాస్ బేటా లక్ష్మీనారాయణ విన్నకోట గోపి తదితరులు పాల్గొన్నారు

## డి ఎస్ సి లో టెక్నికల్ పోస్టులు ఇవ్వాలి

కాత్రేనికోన ఏప్రిల్ 27 మనం న్యూస్ : ప్రస్తుతం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్ లో టెక్నికల్ పోస్టులు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ కొప్పిశెట్టి ఆనంద రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి లోకేష్ లకు లెటర్ రాసారు సమాజ సేవలో, విద్యార్థులు ను సరియైన క్రమ శిక్షణ లో నడిపేది టెక్నికల్ టీచర్స్ అని, ప్రతి ఉన్నత పాఠశాల కు డ్రిల్, డ్రాయింగ్, క్రాఫ్ట్, సంగీతం, నృత్యం వంటి వృత్తి విద్య లకు అవసమైన ఉపాధ్యాయ పోస్టులు వేయాలని అయన కోరారు

## జాతీయ రహదారి విస్తరణ పనులు వేగం



కైకలూరు, ఏప్రిల్ 27,మనం ప్రతినిధి.ఈరోజు కైకలూరు శాసనసభ్యులు, ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ డా. కామినేని శ్రీనివాస్ స్థానిక కైకలూరులో ట్రావెల్స్ బంగ్లా నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుచున్నవి, ఈ నేపథ్యంలో కైకలూరు, మండవల్లి మండలాల్లో టిప్పర్లతో మట్టి తరలింపు వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. మండవల్లి నుంచి ఆలపాడు శివారు వరకు 9 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి పనులకు సంబంధించి పదివేల టిప్పర్లు మట్టి అవసరమైన నేపథ్యంలో ట్రాక్టర్లతో తరలింపు కష్టతరమైందని తెలిపారు. ఈ యాదాదిలోపు రహదారి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. మిగతా మండలాల్లో ఎక్కడైనా నియోజకవర్గ సరిహద్దులు జిల్లా హద్దులు టిప్పర్లు దాటినా వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాడినాద బాబు, కొల్లి వరప్రసాద్(బాబి) త్రినాధ రాజు, మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారులకు మహర్దశ

- మత్స్యకార గ్రామాలకు టిడిపి అండగా నిలబడింది
- ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



కైకలూరు, ఏప్రిల్ 27,మనం ప్రతినిధి.కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల కుటుంబాల్లో మహర్దశ వచ్చిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా మత్స్యకారుల జీవనశైలి పరిశీలించి వేట నిషేధ సమయంలో రూ. 20,000 సాయం విడుదల చేశారు. 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరింది. మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించడమే దీనికి ఉదాహరణ అని కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం. మత్స్యకార గ్రామాలకు టీడీపీకి అండగా నిలబడిందన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని, రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచింది. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశపెట్టిందని తెలిపారు. 2014-19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామని, రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందించి, చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

### చేపల ఎగుమతుల్లో ఏపీ టాప్

రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటుందని ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలి. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలి అని అన్నారు.

# మే డే ను ఘనంగా నిర్వహించాలి



మే 20 సమ్మె ను జయప్రదం చేయాలి కాట్రేనికోన మండలం సీఐటీయూ ప్రజాసంఘాల ముఖ్య నాయకులు సమావేశం విపర్తి మోహన్ రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ హాజరయ్యి మేడే కార్మిక దినోత్సవం మండలంలో అన్ని యూనియన్లు కలిపి భారీ బహిరంగ సభ, ప్రదర్శన నిర్వహించాలని,మే 20న కార్మిక లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు,కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలు పాలకుల చేస్తున్నారని ఈ దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని రైతు పండించే పంటకు కి ట్టుబాటు ధర లేకుండా, నిరుద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు అన్నారు. బ్రిటిష్ కాలం నాటి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలని మోది ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు పెడితే కాంగ్రెస్, తెలుగుదేశం,వైఎస్ఆర్ సిపి పార్టీలు బలపరిచాయని చాలా బాధాకరమని అన్నారు. ఈ పార్టీలు కార్మిక వర్గం కోసం మేలు చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ పార్టీలన్నీ కార్మిక వర్గానికి ద్రోహం చేసే పార్టీలని విమర్శించారు అనంతరం మే 20 సమ్మె ప్రాముఖ్యతను వివరిస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిన బుక్ లెట్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బడుగు భీమేశ్వరరావు,గంజా సత్తిబాబు,బొంతు పార్వతి,మట్టా నాగరత్నం,మాదే దుర్గ భవాని, మల్లు వెంకటలక్ష్మి, బొంతు దుర్గాప్రసాద్, రాయుడు కృష్ణ,కొడమంచిలి శ్రీనివాసరావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పెద్దింట్లమ్మ
## అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం



పాలకొల్లు, ఏప్రిల్ 27, మనం ప్రతినిధి:స్థానిక పట్టణంలోని చోడిశెట్టి వారి వీధిలో వేంచేసిన శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కర్నెన గౌర్నాయుడు, రోజా రమణి దంపతులు పెద్దింట్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే పెద్దింట్లమ్మ అమ్మవారిని స్థానిక పట్టణ పరిసర ప్రాంత ప్రజలు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

## సీపీఐ మండల మహాసభ జయప్రదం చేయండి

వెలేరుపాడు ఎప్రిల్ 27 ( మనం న్యూస్ ):సీపీఐ వెలేరుపాడు మండల మహాసభను ఏప్రిల్ 30 న జరుగు మహా సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బాడిశ. రాము ఆదివారం ఓ ప్రకటనలో కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అనేక పోరాటాలకు నాంది పలికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సిపిఐ అండగా నిలిచిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 17,వ మండల మహాసభలో భవిష్యత్ కార్యాచరణతో పాటు పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పలు నిర్ణయాలు చేస్తారన్నారు. మండలంలోని మల్లారం గ్రామంలో మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అధిక సంఖ్యలో మండలంలోని కార్యకర్తలు పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంది



కైకలూరు, ఏప్రిల్ 27,మనం ప్రతినిధి.కైకలూరు స్థానిక ట్రావెల్స్ బంగ్లా వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కష్టాలలో ఉన్న ప్రజలకి హాస్పిటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రజలందరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల పేద ప్రజలను ఆదుకోవటంలో ముందుంటుంది. దానికి నిదర్శనమే ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి అని అన్నారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు చిన్నపాలపర్రు గ్రామం

మొవ్వ వెంకటరమణ రావు, రూ. 1,64,600/- అల్లినగరం గ్రామం
మేరుగు మధుబాబు, రూ.75,300/- అమరావతి గ్రామం
ఇబ్బా రాంబాబు, రూ. 2,00,000/- కలిదిండి గ్రామం
మెండి తరుణ్, రూ. 45,000/- ఆటపాక గ్రామం
ముత్యాల సూర్య ప్రకాశరావు, రూ. 79,583/- కొండూరు గ్రామం
పచ్చిగోళ్ల శ్రీరామ చంద్రమూర్తి, రూ. 1,24,507/- అయ్యవారుద్రవరం గ్రామం
కుంచె రంగారావు, రూ. 37,100/-
శృంగవరప్పాడు గ్రామం
జల్లూరి ఏలీయా రూ. 30,000/- పెయ్యేరు గ్రామం
సత్యవోలు శ్రీనివాసరావు, రూ. 42,983/- తామరకొల్లు గ్రామం
గోలుకొండ ఆకాష్ మూర్తి, రూ. 59,186/-వీరికి చెక్కులను అందించినారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం.





జగ్గంపేట ఏప్రిల్ 27: మనంన్యూస్. కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం జరిగాయి. 9 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో చైర్మన్ గా గుర్రాల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ముకూరి శ్రీను లను ఎన్నుకున్నారు. అనంతరం వీరంతా గండేపల్లి క్లస్టర్ ఇంచార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలమాటి కాశి ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ నుమర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏకగ్రీవంగా ఎన్నికైన గండేపల్లి ఫిషర్మెన్ సొసైటీ చైర్మన్ గుర్రాల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ముకూరి శ్రీను, సభ్యులుగా కోడెల్లి గంగరాజు, దొడ్డి భూషణం, గంధం వెంకటేశులు, గుర్రం సుందర్రావు, ముప్పిడి శాంతారావు, బొట్ట అభిమన్యుడు, ధార చంద్రావులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చైర్మన్ గుర్రాల శేఖర్ మాట్లాడుతూ గండేపల్లి పెసరమెన్స్ సొసైటీ మరింత అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యే నెహ్రూ సహకారంతో ముందుకు తీసుకెళ్తానని ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను, మత్స్యకారులకు అందించే ఆదరణ పథకాలను తీసుకొస్తానని అన్నారు. కార్యక్రమంలో దారా కాటయ్య బొట్ట చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.డపాక అప్పన్న దొర, కోడూరి రమేష్, ఆకుల వంశీ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఉగ్రవాద ఉన్మాద చర్యలను రూపుమాపాలి.




తాడేపల్లిగూడెం,ఏప్రిల్ 27,మనం న్యూస్దేశవ్యాప్తంగా ఉగ్రవాద ఉన్మాద చర్యలను రూపుమాపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.జమ్మూ కాశ్మీర్ మృతులకు సంతాపం తెలియజేస్తూ తాడేపల్లిగూడెం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనము నుండి స్థానిక పోలీస్ ఐ ల్యాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పెహల్గావ్ కు దగ్గరలో మినీస్విట్జర్లాండ్ గా పేరుగాంచిన బైసరన్ వ్యాలీ ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు చేసిన దాడిలో 28 మంది పర్యాటకులు మృతి చెందగా 12 మంది తీవ్రంగా గాయపడిన దారుణ సంఘటన పై సిపిఎం ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేసిందని ఆయన అన్నారు.కాశ్మీర్ లో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో నిర్మూలించామని చెప్పే మోడీ ప్రభుత్వం ఈ ఘటనపై సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్కడ ప్రజానీకం తుపాకి నీడ నే బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370.35రద్దు చేస్తే ఉగ్రవాదం మటుమాయం అన్న మూకలు ఇప్పుడు ఏం సమాధానం చెపుతారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దీన్ని కూడా ముస్లిం వ్యతిరేక నీచ ప్రచారం కోసం వాడుకుని రాజకీయ లబ్ధి పొందాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆయన విమర్శించారు.సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మన దేశంలో ఉగ్రవాద చర్యలు ఎక్కువ అయ్యాయని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం కులాల మధ్యన, ప్రాంతాల మధ్యన,మనుషుల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చూస్తుందని ఆయన విమర్శించారు.పెహల్గావ్ మృతులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, శిద్దిరెడ్డి శేషుబాబు, గుర్రం శ్రీను, పక్కుర్తి చిన అప్పారావు, యడవల్లి వెంకట దుర్గారావు,పప్పల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో క్రికెట్
## స్టేడియానికి స్థలం పరిశీలించిన జ్యోతుల నవీన్.





జగ్గంపేట ఏప్రిల్ 27: మనంన్యూస్. స్థానిక గోకవరం రోడ్డులో ఇండోర్ స్టేడియం ప్రక్కన క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అనువైన స్థలం కోసం స్థల పరిశీలన చేశారు. ముందుగా జగ్గంపేట మండలంలోని క్రికెట్ క్రీడాకారులందరూ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కలిసి సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు గుర్రంపాలెం రోడ్ లో నిర్వహిస్తున్నామని అది ఒక ప్రైవేట్ స్థలం కావడంతో మాకు ఇబ్బందిగా ఉంటుందని క్రికెట్ ఆడుకోవడానికి, టోర్నమెంట్లు నిర్వహించుకోవడానికి అనువైన ప్రభుత్వ స్థలం ఏర్పాటు చేయించాలని విన్నవించుకున్నారు. వెంటనే జ్యోతుల నవీన్ స్పందించి వారందరినీ తీసుకుని గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజ్, ఇండోర్ స్టేడియం, కాపు కళ్యాణమండపం దగ్గర లో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, మం

## జాతీయస్థాయిలో జర్నలిస్ట్ శివకు సన్మానం

**బికనీర్ లో ఎన్ యుజె జాతీయ కార్యవర్గ సమావేశంలో దక్కిన గౌరవం**



హనుమాన్ జంక్షన్: విజయవాడ, ఏప్రిల్ 27: మనం న్యూస్ సమాజిక సేవకుడు , సీనియర్ జర్నలిస్ట్ , 'పెన్ 'నేత గరికపాటి శివ ను నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘం ఘనంగా సత్కరించింది. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్ లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఎన్ యూ జే (ఐ) సంఘ జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రివిధ నారాయణ , మహిళా కార్యదర్శి అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్రదాయంలో ఘనంగా సన్మానించారు. సంఘ జ్ఞాపికను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత తదితరులు పాల్గొన్నారు..

## విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

**- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిన న్యాయం చేయాలి రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు**



రావులపాలెం ఏప్రిల్ 27 మనం న్యూస్ కుల వృత్తులను నమ్ముకుని బ్రతుకుతున్న విశ్వబ్రహ్మణులను ఆర్థికంగా ఆదుకుని తగిన న్యాయం కోటమి ప్రభుత్వం చేయాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రహ్మణుల సంఘం విజ్ఞప్తి చేశారు. ఆదివారం రావులపాలెంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణసంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు ర్యాలీ రాజశేఖర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా సబ్సిడీ రుణాలు బ్యాంకుల ద్వారా కల్పించి ఓటమి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కులమతం భేదం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీల ప్రకారం సబ్సిడీ రుణాలను అందిస్తున్నారు. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న, విశ్వ బ్రహ్మనులకు ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. అలాగే దేవాలయాల్లో డైరెక్టర్ పదవి కల్పించి, ఎం ఎస్ ఎం ఈద్వారా విశ్వబ్రాహ్మణ నిధులు కేటాయించి జనాభా లెక్కల ప్రకారం ఎమ్మెల్సీ ఇవ్వాలన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలిరాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ దార్ల పాపయ్య చారి, కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్. కోశాధికారి కొసనా భీమశంకర్. కొచ్చర్ల కోటేశ్వరరావు. అను పోజు సాంబమూర్తి. ధవలేశ్వ రపుసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శోభా యాత్ర ను విజయవంతం చేయాలి



కాట్రేనికోన ఏప్రిల్ 27 మనం న్యూస్ వచ్చే నెలలో 22వ తేదీన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరగబోయే హనుమాన్ జన్మదిన విజయోత్సవ శోభాయాత్ర బైక్ ర్యాలీ అమలాపురం లో విజయవంతం చేయటం కోసం మండలంలోని గ్రామ గ్రామాల్లో హిందువులు చైతన్యం పరచడం జరుగుతుంది ప్రతి గ్రామా నుంచి హిందువులందరు కూడా ర్యాలీలో పాల్గొనాలని హిందువు యొక్క శక్తి ప్రదర్శన చేయవలసి అవసరం ఉంది అని గ్రామాల్లో యువతలో దేశభక్తి జాతీయ భవం పెరుగుతుందని రాష్ట్ర బజరంగ్దళ్ నాయకుడు శిరంగు శరంగు నాయుడు అన్నారు ఈ మేరకు కాట్రేనికోన లో పలువురు ని అయన కలిశారు ఈ కార్యక్రమంలో దాట్ల వెంకట సుబ్బరాజు, యక్కల బ్రహ్మేషు, గ్రంధి నానాజీ, కొప్పడి రాము, అల్లు అజయ్, గాంద్రోతు చంద్రమౌళి తదితరులు ఉన్నారు

## అగ్ని బాధిత కుటుంబానికి
## మల్లారం గ్రామస్తులు నిత్యవసర సరుకులు సహాయం



వెలేరుపాడు . ఎప్రిల్ 27 ( మనం న్యూస్ ): వెలేరుపాడు మండలం లో ఉన్న మద్దిగట్ల గ్రామములో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు గ్రామంలో ఉన్న కంగాల. సత్తిబాబు ఇల్లు కాలిపోయింది. వారికి వెలేరుపాడు మండలం లో గల మల్లారం గ్రామస్తులు నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు కరక. ముత్యాలు, కంగాల.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**ఘనంగా అంబేద్కర్ జయంతి**



కాట్రేనికోన ఏప్రిల్ 27 మనం న్యూస్ పూజ్యశ్రీ, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు కాట్రేనికొన మండలం,కాట్రేనికొన వెంకమ్మచెరువు గ్రామం నందు ఆదివారం ఘనంగా జరిగాయి కార్యక్రమం లో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిలుగా ఐ. పోలవరం మండల వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు పాల్గొని ప్రతి యువతి యువకులు విద్యను అభ్యచించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలని ప్రసంగించారు తదుపరి ముగ్గులు పోటీలు మరియు భారత రాజ్యాంగంపై పెట్టిన పరీక్షల్లో పాల్గొన్న సుమారు 10 మందికి పిన్నమరాజు వెంటపతిరాజు ఆర్థిక సహకారం తో 10వేల రూపాయులతో ఏర్పాటుచేసిన గృహోపకరణాలు బహుమతులు గ్రామ సర్పంచ్ గంటి సుధాకర్, సీనియర్ నాయకులు నల్లా నరసింహ మూర్తి, మోకా రవి, వెంట్రు సుధీర్ ,సంసాని నాగేశ్వరరావు, వాకపల్లి నాగేంద్ర బి ఎస్ పి ఇంచార్జ్ వాకపల్లి భీమారావు, మధుర పల్లాళ్ళమ్మ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , యూత్ కమిటీ సభ్యులు, మహిళలు ,అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర
## అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట ఏప్రియల్ 27 మనం న్యూస్వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ జన్మదిన వేడుకలను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు ఆదివారం రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర నెడ్ క్యాప్ కార్పొరేషన్ మాజీచైర్మన్ వేల్పుల రవికుమార్ జన్మదిన సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేల్పుల రవికుమార్ చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో దద్దోజనం పంపిణీ



జగ్గయ్యపేట ఏప్రిల్ 27 మనం న్యూస్శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా అధ్వర్యంలో స్టీలుకొట్ల సెంటర్ లో ఏర్పాటు చేసిన100 రోజుల చలివేంద్రం వద్ద కీర్తిశేషులు సముద్రాల లక్ష్మీగోపాలం వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కిరాణా వ్యాపారి సముద్రాల సుబ్రహ్మణ్యం సౌజన్యంతో ఆది వారం నాడు వాసవి సేవా సమితి ఏర్పాటు చేసిన 100రోజుల చలివేంద్రంవద్ద దాత సముద్రాల సుబ్రహ్మణ్యం సహాయంతో దద్దోజనాన్ని వారి చేతుల మీదగా పంపిణి జరిగింది.ఈ కార్యక్రమ%శీ%లో జిల్లా గౌరవసలహాదారులు పేరూరి నరసింహారావు , జిల్లా అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు జిల్లా ట్రెజరర్ పెనుగొండ రామకృష్ణ, పట్టణ ట్రెజరర్ స్వామి కృష్ణమూర్తి, జిల్లా యూత్ అధ్యక్షుడు చౌట రమేష్, సూరెరాము,తదితరులు పాల్గొన్నారు .